NEED 24 NEWS
DIGITAL E-PAPER
हर खबर, हर शहर
PRGI APPLICATION UNDER PROCESS
Application No. T/GJ/2026/0619/2304/1577
GST
GSTIN 24CINPG0564Q1ZT
UDYAM REGISTERED
UDYAM-GJ-14-0003714
www.need24.digital
info@need24.in
+91 98700 06472
FOLLOW US:
तेज़ | सटीक | निष्पक्ष | जनहित में
सच की आवाज़
जन-जन की आवाज़
निडर पत्रकारिता




## మండల సమస్యలపై సిరికొండ నాయకుల సన్మానం



**సిరికొండ: మండల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ భోజ్జు పట...**

M.SHIVA KUMAR। సిరికొండ: మండల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ భోజ్జు పటేల్‌ను సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సిరికొండ మండలంలోని గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వకపోవడం, ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి ఆటంకాలు ఎదురవుతున్న అంశాలను ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ అసెంబ్లీలో ప్రస్తావించారు. సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి, ఆదివాసీ గ్రామాల అభివృద్ధి పనులు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సిరికొండ మండల కాంగ్రెస్ నాయకులు, ఆయనను శాలువాత...

## ఆదిలాబాద్:52 అడుగుల మహా వినాయకుడి నిమజ్జనం



**ఆదిలాబాద్ జిల్లాలోనే ఎత్తైన గణపతి విగ్రహాన్ని కుమార్ జనతా గణేశ్ మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు. ఖైరతాబాద్ తరహా...**

M.SHIVA KUMAR। ఆదిలాబాద్ జిల్లాలోనే ఎత్తైన గణపతి విగ్రహాన్ని కుమార్ జనతా గణేశ్ మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు. ఖైరతాబాద్ తరహాలో 52 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో 12 రోజులపాటు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. చివరి రోజు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం ప్రారంభించారు. బావిపై విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో మోటర్ల సహాయంతో నిమజ్జన ప్రక్రియ చేపట్టారు.

## ఆదిలాబాద్: ఎస్పీతో కలిసి రాత్రంతా డ్యూటీ చేస్తా: ఎమ్మెల్యే పాయల్



M.SHIVA KUMAR। ఎస్పీతో కలిసి రాత్రంతా డ్యూటీ చేస్తా: ఎమ్మెల్యే పాయల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పటి నుంచే హైదరాబాద్ తర్వాత ఆదిలాబాద్ పట్టణంలో జరిగే గణేష్ నిమజ్జన శోభాయాత్రకు విశిష్టమైన స్థానం ఉందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో తాను కూడా రాత్రంతా విధుల్లో భాగస్వామ్యమై ప్రజలతో ఉంటానని ప్రకటించారు. పోలీసులు కల్పించే స్వేచ్ఛను ఎవరూ దుర్వినియోగం చేయవద్దని, చట్టాన్ని గౌరవిస్తూ ఉదయం వరకు సజావుగా నిమజ్జనం చేసుకోవాలని కోరారు.

## ఆదిలాబాద్:విద్యతో పాటు సేవా భావం అలవర్చుకోవాలి

M.SHIVA KUMAR। ప్రతి విద్యార్థి విద్యతో పాటు సేవా భావాన్ని అలవర్చుకోవాలని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్ డే) సందర్భంగా గురువారం ప్రభుత్వ కామర్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సేవలందించేందుకు శిక్షణ పొందిన విద్యార్థులకు ''సేవా మిత్ర' సర్టిఫికెట్లు అందజేశారు.

## సిరికొండ: పెన్షన్ డబ్బుల కోసం 2కి.మీ. కాలినడక

M.SHIVA KUMAR। సిరికొండ మండలం చిమన్ గూడకు చెందిన వృద్ధురాలు పెన్షన్ డబ్బుల తీవ్ర అవస్థలు పడుతున్నారు. వాయిపేట్ లో పోస్ట్ ఆఫీస్ ఉండగా డబ్బుల కోసం తమ గ్రామం నుంచి 2KM వరకు కాలినడక చేపట్టారు. వయసు పెద్దగా ఉండి నడవలేని స్థితిలో ఉండటంతో వెదురు కర్ర సహకారంతో కాలినడకతో పోస్ట్ ఆఫీస్ కార్యాలయానికి చేరుకున్నారు. వృద్ధులకు ఇలాంటి కష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఆదిలాబాద్ వయోవృద్ధుల రాష్ట్ర పురస్కారాలకు దరఖాస్తులు

M.SHIVA KUMAR। వయోవృద్ధుల సాధికారత రాష్ట్ర పురస్కారాల కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆదిలాబాద్ జిల్లా సంక్షేమ అధికారి మిల్కా తెలిపారు. సమాజానికి సేవలందించిన వయోవృద్ధులను గుర్తించి గౌరవించడమే పురస్కారాల ఉద్దేశమన్నారు. 60 ఏళ్లకు పైబడిన వయోవృద్ధులు, సామాజిక సేవ, విశిష్ట కృషి చేసిన వారు ఈనెల 26లోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## హైదరాబాద్‌లో 'ప్యారడైజ్' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రాఘవ్ జుయల్ హల్‌చల్





**IRFAN MANGROLIYA, Hyderabad।** ఇటీవల విడుదలైన 'ప్యారడైజ్' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో సౌత్ సూపర్ స్టార్ నాని, సినీ నటుడు రాఘవ్ జుయల్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా, సినిమాలోని ముఖ్యమైన పాట 'ఆయాషేర్'ను ప్రదర్శించారు. ఈ పాటపై రాఘవ్ జుయల్ తనదైన శైలిలో డ్యాన్స్ చేసి అందరినీ అలరించారు మరియు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. అతని డ్యాన్స్ ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభించాయి. రాఘవ్ జుయల్ డ్యాన్స్ మూవ్స్ మరియు ఉత్సాహభరితమైన ప్రదర్శన కారణంగా అతను ఈవెంట్‌లో అందరి దృష్టిని ఆకర్షించారు. 'ప్యారడైజ్' సినిమా విడుదల కాకముందే జరిగిన ఈ ఈవెంట్‌లో అతని ప్రదర్శన సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ సినిమాలో రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస...

## ఆదిలాబాద్ లో ప్రారంభమైన నిమజ్జన శోభాయాత్ర



**M.SHIVA KUMAR।** ఆదిలాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద హిందూ సంఘాలు, గణేశ్ మండపాల నిర్వాహకులు కలెక్టర్ రాజర్షిషా హామీతో నిరసన విరమించారు. అనంతరం ఎమ్మెల్యే పాయల్ శంకర్తో కలిసి గణేశ్ విగ్రహానికి పూజలు నిర్వహించి నిమజ్జన శోభాయాత్రను యథావిధిగా ప్రారంభించారు. దీంతో ఎక్కడికక్కడ నిలిచిపోయిన నిమజ్జన వాహనాలు తిరిగి కదిలాయి. అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఏఎస్పీ మౌనిక, సురేందర్ తదితరులు అక్కడ ఉన్నారు.

## ఆదిలాబాద్ లో గణేష్ నిమజ్జోత్సవానికి భారీ బందోబస్తు 600 సిసి కెమెరాలు పోలీసుల పర్యవేక్షణ.



**ఆదిలాబాద్ లో గణేష్ నిమజ్జనోత్సవానికి 600 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్...**

**M.SHIVA KUMAR।** ఆదిలాబాద్ లో గణేష్ నిమజ్జనోత్సవానికి 600 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రత్యేకంగా 600 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24 గంటలూ పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణాన్ని 13 క్లస్టర్లుగా విభజించి సీఐ స్థాయి అధికారులు, 13 సెక్టార్లుగా విభజించి ఎస్ఐ స్థాయి అధికారులు పర్య వేక్షించేలా ఏర్పాట్లు చేశామన్నారు.

## బంగారం కోసం హత్య: ఆసిఫాబాద్ SP

**M.SHIVA KUMAR।** బంగారం కోసం హత్య: ఆసిఫాబాద్ SP ఆసిఫాబాద్ మండలం బూరుగుడలో వృద్ధురాలు మల్లక్క హత్య కేసును పోలీసులు ఛేదించారు. గురువారం SP నితికా పంత్ వివరాలు వెల్లడించారు. బంగారు చెవి కమ్మల కోసం ధనుంజయ్ ఆగస్టు 30న మల్లక్క ఇంట్లోకి చొరబడి ఆమెను బండరాయితో కొట్టి హత్య చేశారు. అనంతరం బంగారాన్ని ప్రవీణ్ సహాయంతో మహేశ్కు రూ.32 వేలకు విక్రయించినట్లు SP పేర్కొన్నారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండు తరలించినట్లు వివరించారు.

## ఆదిలాబాద్ RIMS అభివృద్ధికి రూ.11.10 కోట్లు



**M.SHIVA KUMAR।** ఆదిలాబాద్ రిమ్స్ మరమ్మతులు, మౌలిక వసతుల మెరుగుదలకు ప్రభుత్వం రూ.11.10 కోట్లు విడుదల చేసింది. ఆస్పత్రిలోని ఎన్సీయూ పునరుద్ధరణకు రూ.కోటి కేటాయించగా, భవనానికి పెయింటింగ్ పనుల కోసం మరో రూ.కోటి మంజూరు చేసింది. ఆస్పత్రి ఆవరణలో సీసీ పేవ్మెంట్, కాంపౌండ్వాల్ మరమ్మతులకు రూ.1.60 కోట్లు, టాయిలెట్ల నిర్వహణకు అత్యధికంగా రూ.5 కోట్లు కేటాయించింది. దింతో రిమ్స్ కాస్త అభివృద్ధి పరంగా మెరుగపడనుంది.

## ఆదిలాబాద్: కొత్త SNCU యూనిట్ ఏర్పాటుకు చర్యలు

**M.SHIVA KUMAR।** ADB: కొత్త SNCU యూనిట్ ఏర్పాటుకు చర్యలు ఆదిలాబాద్ రిమ్స్ అగ్నిప్రమాదం వల్ల SNCU సేవల ప్రక్రియ నిలిచిపోయిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా కొత్త SNCU యూనిట్ను ఏర్పాటు చేయబోతున్నట్లు అదనపు కలెక్టర్ రాజేశ్వర్ తెలిపారు. కలెక్టర్ నియమించిన కమిటీ సూచనలు, సలహాల మేరకు క్రిటికల్ కేర్ విభాగంలో నూతన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాట్లు పేర్కొన్నారు.

## ఇచ్చోడ: 1200 మందితో విద్యార్థులతో వందేమాతరం గేయాలాపన

**M.SHIVA KUMAR।** స్వాతంత్ర్య ఉద్యమంలో స్ఫూర్తినిచ్చిన 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఇచ్చోడ గురుకుల బాలికల పాఠశాలలో సామూహిక గేయాలాపన నిర్వహించారు. 1,200 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భారీగా వందేమాతరం ఆలపించారు. కార్యక్రమంలో సర్పంచ్ విఠల్, బీజేపీ నాయకులు, ప్రధానోపాధ్యాయుడు కాల్లే ఉత్తం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## అదిలాబాద్ :పోలీసులపై దాడి కేసులో ముగ్గురికి జైలు శిక్ష

**M.SHIVA KUMAR।** గంజాయి తనిఖీలను అడ్డుకొని విధుల్లో ఉన్న పోలీసులపై దాడి చేసిన కేసులో ముగ్గురికి శిక్ష పడింది. భీంపూర్ పీఎస్లో నమోదైన కేసులో మంచికంటి ఓంకార్ (26), ఆత్రం సోనేరావు (34), టేకం దత్తు (50)కు జిల్లా జడ్జి ప్రభాకర్రావు ఒక్కొక్కరికి ఏడాది సాధారణ జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. నిందితులకు శిక్ష పడేలా చేసిన పోలీసులను ఎస్పీ అభినందించారు.

## ఆదిలాబాద్: ఇచ్చోడ మండలంల కాలనీల్లో పందుల సంచారం



**M.SHIVA KUMAR।** ఇచ్చోడ మండల కేంద్రంలోని ఎస్సీ, టీచర్ కాలనీలతో పాటు పలు ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో పందులు గుంపులుగా సంచరిస్తున్నాయి. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పందుల సంచారం వల్ల నీరు కలుషితమై, జ్వరాలు, శ్వాసకోశ సంబంధిత అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి పందుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఆదిలాబాద్: రిమ్స్ ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: ఎమ్మెల్యే




**M.SHIVA KUMAR।** ఆదిలాబాద్ రిమ్స్ లో ఇటీవల చోటు చేసుకున్న ఘటన భవిష్యత్తులో మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు తగిన మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. నిధుల మంజూరుతో పాటు వైద్యులు, ఇతర సిబ్బంది ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని కోరారు. రిమ్స్ బాగుపడాలంటే దాదాపు వంద కోట్ల పైనే నిధులు అవసరమని ప్రాథమిక అంచనా వేసినట్లు పేర్కొన్నారు. నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి సమర్పిస్తానన్నారు

## ఆదిలాబాద్: ఆర్ఎస్ఐపై హత్యాయత్నం!

**M.SHIVA KUMAR।** ఆదిలాబాద్ లోని సెకండ్ బెటాలియన్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బెటాలియన్కు చెందిన ఆస్ఐ నరేశ్ వాహనం ఆర్ఎస్ఐ రాకేశ్ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆర్ఎస్ఐ రాకేశ్కు తీవ్ర గాయాలు కాగా రిమ్స్కు తరలించారు. ఇది ప్రమాదం కాదని.. హత్యాయత్నమని రాకేశ్ కుటుంబీకులు ఆరోపించారు. బెటాలియన్లో జరిగిన అక్రమాలను రాకేశ్ బయటపెట్టాడనే అనుమానంతో యాక్సిడెంట్ చేశారని ఆరోపించారు.

## ఆదిలాబాద్: అగ్నిప్రమాదంలో వైద్యుల సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే పాయల్ శంకర్



**M.SHIVA KUMAR** | ఆదిలాబాద్ రిమ్స్ జరిగిన ఘటన సమయంలో అప్పటికప్పుడే స్పందించిన వైద్య బృందం చేసిన సేవలు అమోఘమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆపద సమయంలో స్పందించిన వైద్యులకు శనివారం రిమ్స్ ఆడిటోరియంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్తో కలిసి పూలబొకేలు అందించి అభినందించారు. సర్జరీలు చేయడమే కాదని ఆపద వస్తే తక్షణమే స్పందించి శిశువుల ప్రాణాలు కాపాడాలన్న ఆలోచన గొప్పదని తెలిపారు.

## ఇచ్చోడ: 'ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు'

**M.SHIVA KUMAR** | ఇచ్చోడ మండలం దేవులనాయక్ తాండలో వినాయక నిమజ్జన సందడిగా నిర్వహించారు. వినాయక చవితిని పురస్కరించుకొని గ్రామంలో నిర్వాహకులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి 13 రోజుల పాటు పూజలు నిర్వహించారు. శనివారం సాయంత్రం గణనాథుడికి యతుది పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు లంబాడి పాతాలతో నృత్యాలు చేశారు.

## కుంటాల జలపాతం రీల్స్కు మిలియన్స్ వ్యూస్: కలెక్టర్



**M.SHIVA KUMAR** | ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి, చారిత్రక సంపద పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, టూరిజం స్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలోని జలపాతాలకు సంబంధించిన రీల్స్ సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ వ్యూస్ సాధించి దేశవ్యాప్తంగా గుర్తింపు తెస్తున్నాయని పేర్కొన్నారు.

## బురద మయంగా రహదారి జనాలకు ఎక్కడ ఉంది పోవడానికి దారి?



**! ఉట్నూర్ మండలం బాబాపూర్ పంచాయతీ పరిధిలోని ఎరాచేలుక గ్రామానికి వెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సిందే. కాగా మట్ట...**

**M.SHIVA KUMAR** | ! ఉట్నూర్ మండలం బాబాపూర్ పంచాయతీ పరిధిలోని ఎరాచేలుక గ్రామానికి వెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సిందే. కాగా మట్టి రోడ్డు ఉండడంతో అది ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయం అయింది. దీంతో ఎడ్ల బండి అతి కష్టం మీద నడుస్తుంది. దీంతో మనుషులు నడవడం మరింత కఠినమవుతుంది. దీంతో ఎన్నోఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు నూతన రోడ్డు మంజూరు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి: ఆదిలాబాద్ కలెక్టర్



**M.SHIVA KUMAR** | ఆదిలాబాద్ జిల్లాలో వివిధ దశల్లో నిలిచిపోయిన గ్రామ పంచాయతీ, వీఓ అంగన్వాడీ భవనాల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో సంబంధిత అధికారులు, సర్పంచులు, కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మధ్యలో నిలిచిపోయిన గ్రామ పంచాయతీ భవనాల పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు.

## ఆదిలాబాద్ లో 29న జాబ్ మేళా.. 101 ఉద్యోగాలు: జ్ఞానేశ్వర్



**M.SHIVA KUMAR** | ఆదిలాబాద్ జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఆదిలాబాద్ ప్రభుత్వ ఐటీఐలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి జ్ఞానేశ్వర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఈ మేళాలో రెండు ప్రైవేట్ సంస్థల్లో వివిధ 101 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు విద్యార్హత, అనుభవ ధ్రువపత్రాలు, ఎంప్లాయ్మెంట్ కార్డుతో జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు.

## ఆదిలాబాద్ :రిమ్స్ ఘటనపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పర్యటన




**M.SHIVA KUMAR** | ఆదిలాబాద్ రిమ్స్ జరిగిన ఘటనను పరిశీలించేందుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఈ నెల 26న జిల్లాకు రానున్నట్లు జిల్లా కార్యదర్శి మల్లేశ్ గురువారం తెలిపారు. రిమ్స్ ఇప్పటికే ఐదుగురు పసికందులు మృతి చెందారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే ఘటనకు కారణమని ఆరోపిస్తూ పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## జిల్లా యంత్రాంగానికి అభినందనలు: ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

**M.SHIVA KUMAR** | ఆదిలాబాద్ జిల్లాలో గణపతి ఉత్సవాలను పోలీసు యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతూ.. విధులను నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి చేసినందుకు ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సంస్కృతి ప్రతి ఏటా కొనసాగాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా పూర్తి అయినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆదిలాబాద్ పెరగనున్న చికెన్ ధరలు

**M.SHIVA KUMAR** | ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని చికెన్ మార్కెట్లో చికెన్ ధరలు పెరగనున్నట్లు వ్యాపారస్థులు తెలిపారు. శ్రావణమాసం, గణేశ్ వేడుకల సందర్భంగా కిలో చికెన్ను రూ.240కే విక్రయించడంతో ఆర్థికంగా నష్టపోయామని పేర్కొన్నారు. ఈ నష్టాల నేపథ్యంలో రేపటి నుంచి కిలో చికెన్ ధరను రూ.280కు పెంచనున్నట్లు తెలిపారు. చికెన్ ప్రియులు ధరల పెంపును గమనించాలని కోరారు.